# ఈ కథకు శిల్పంలేదు!

—అక్కపెద్ది వెంకటేశ్వర శర్మ

**కృష్ణవేణి** గలగలలు లేని ఇసకమేట నిశ్శబ్ద సంగీతంలా పరచుకుని ఉంది.

అణువుకీ అణువుకీ మధ్య, అస్తిత్వం నించి అనంతందాకా చిక్కటి నిశ్శబ్దం. వ్యర్థంగా కారిపోయే వెన్నెల. నీడల నడుమ వ్యక్తావ్యక్త సంఘర్షణలో—

నేను !

నా వెనక కాలమంత పొడవైన నీడ. మరీచికలా మనసు పొదచుట్టూ మిన్నాగుల బుసల సవ్వడి. మస్తిష్కంలో మెడుల్లా ఆబ్లాంగేటాకీ, అంతశ్చేతనకీ మధ్య ముగింపు లేని వెల్లువలాంటి రాపిడి. కదిలే నరాలూ. కదలని శరీరం. శిలలా—

నేను !!

తల ఎత్తాను.

నా నలభై రెండేళ్ళ వ్యర్థ జీవితాన్ని పరిహసిస్తున్నట్లు నింగినిండా ఫక్కుమనే విరిమల్లెలు.

'ఛట్'- చేతిలోంచి గుప్పెడు ఇసకని దూరంగా గిరాటేశాను. గాలి వేగానికి రవ్వలు కళ్ళరెప్పల మధ్య నలిగి బాధగా భగ్గుమన్నయ్.

సలుపుతూన్న కళ్ళనీ, పిపీలికంలాంటి శరీరాన్నీ మోసుకుంటూ కదిలింది—నేను అనే జీవం !

అవును—నేను !

నాకోసం రేపు?

ఏమవుతుందో.

* * *

''అందరికీ నమస్కారాలు. మేము ప్రకటించిన విధంగా మా సరికొత్త మాగజైన్‌కి ముగ్గురు సబ్—ఎడిటర్లు కావాలి. అందుకోసం మీరంతా వచ్చినందుకు సంతోషం. అయ్యా! ఇకపోతే—మూడింటికి ముప్ఫయిమంది వచ్చారు కాబట్టి ఒక చిన్న పరీక్ష. మూడు గంటల వ్యవధి ఇస్తున్నాం. ఈలోగా మీకు నచ్చిన వస్తువుని తీసుకుని, కథగా మలవాలి. ప్రథమ, ద్వితీయ, తృతీయ కథలు రాసినవారే ఈ ఉప సంపాదక పదవికి అర్హులు. అయ్యా, ఇవిగో తెల్ల కాగితాలు!''

తన డ్యూటీ అయిపోయిందన్నట్టు గుండె జారేలా నిట్టూర్చి, కాగితాలు పంచేసి దూరంగా ఎత్తయిన కుర్చీమీద కూర్చుని కాలాన్ని తన ఊహలతో నంజుకుంటున్నాడు ఆ ఎడ్వర్‌టైజు చేసిన వాళ్ళ తరపు జీతం మనిషి !

చుట్టూ చూశాను.

దాదాపు ముప్ఫయిమంది. నిన్నటి ప్రకటనకి ఇవాల్టికే ఇంత రెస్పాన్స్!

కుర్చీలో కూర్చుని టేబుల్‌వైపు చూశాను.

శూన్య హృదయంలా తెల్ల కాగితాలు పేపర్ వెయిట్ కిందినించి ఆర్తిగా అరుస్తున్నాయి—తమని కృతార్థులని చేయమని!

కూర్చుని కలం తెరిచాను—

నలభై రెండేళ్ళ వయసులో ఇరవై ఏళ్ళ తర్వాత మళ్ళీ నా గుండె తెరిచాను!

అంతా రాసేస్తున్నారు. కథలు. ముప్ఫయి కథలు మూడు గంటల్లో ఇక్కడ జీవాకృతి దాలుస్తాయి. ఎన్ని సజీవమైనవో!

ఏం రాయాలి—నేనేం రాయాలి?

అరచేతిలో గడ్డం గరుగ్గరుగ్గా జలదరించింది.

చేతిలో కలం శోభనం గదిలో పెళ్ళికొడుకులా ఆదురుతోంది.

మనసుమాత్రం స్తబ్దంగా—

లు విదిల్చి కదిల్చాను.

కలం తుపాకీ పేలడానికి ముందు కురికింది.

* * * *

ప్రెస్‌లో మీటింగు కార్యక్రమాలు పూర్తయే సరికి ఏడు దాటింది. పొద్దున్నించీ క్షణం తీరిక దొరకని రామ్మూర్తి, ఉస్సురని నిట్టూర్చి బయట పడ్డాడు. బస్టాప్‌లో మరో అరగంట తపస్సు చేశాక చివరి కెలాగో ఒక బస్సులో కాస్త చోటు చేసుకుని కూర్చుని 'హమ్మయ్య' అనుకున్నాడు.

జనం కుక్కినట్టుగా వేల్లాడుతున్నారు.

కారిపోయే చెమటని కండువాతో తుడుచుకుని కళ్ళ జోడు సరిచేసుకుంటున్న వాడల్లా—'హల్లో మూర్తీ' అన్న పిలుపుకి తల తిప్పాడు.

టీవిగా టెరికాట్ పాంటూ, షర్టూ టక్‌చేసి సోజుగా సిగరెట్ పీల్చేస్తూ పలకరించిన అత నెవరో చప్పున గుర్తుకు రాలేదు.

''అరే ! నేను సుందరాన్ని. ఓర్నీ. అప్పుడే కాలేజీ ఫ్రెండ్స్‌ని మరచిపోయావట్రా?'' అంటూ చనువుగా భుజం తట్టాడు.

''ఓ. నువ్వా! మర్చిపోయాను.'' అన్నాడే గానీ, మూర్తికి పూర్తిగా గుర్తు రాలేదు.

ఆపకుండా కాలేజీ విషయాలు ఛాటర్ బాక్స్‌లా గడగడా వర్ణించేసరికి జ్ఞాపకం పొర తల ఆడించింది.

కాలేజీ రోజుల్లో కల్చరల్ సెక్రెటరీగా తనతో పోటీచేసి ఓడిపోయి, మూడేళ్ళూ మాట్లాడని సుందరం—ఇవాళ ఇంత హఠాత్‌గా కనిపించి ఇంత చనువుగా...వింత అనిపించింది.

బస్ స్టాప్ వరకూ ఎలాగో ఆ సోది విని వినుగొచ్చి—''ఇక్కడే నేను దిగాలి'' అన్నాడు రామమూర్తి.

''అరే—నాకూ ఇక్కడే కొద్దిగా పనుంది'' అని కూడా దిగాడు. తాపీగా నడుస్తూ సిగరెట్ విసిరేశాడు. ''ఆ...ఇంతకీ ఎక్కడటా వుండటం. ఉద్యోగం...'' అడిగాడు.

''స్వర్ణముఖి వీక్లీకి ఎడిటర్‌గా...'' ఉద్యోగం గురించి చెప్పాడు రామమూర్తి.


''ఓహ్ ... గుడ్ హెవెన్స్ ... 'స్వర్ణముఖి' ఎడిటర్ మూర్తివి నువ్వే నన్నమాట ... మరి చెప్పావు కావేం. నీతో మాట్లాడాల్సింది చాలా ఉంది. పద. కాస్త హోటల్‌లో కాఫీ నీళ్ళు పోసుకుందాం.''

బలవంతంగా చెయ్యి పట్టి లాక్కెళ్ళాడు.

రామ్మూర్తికి అంతా గోలగా ఉంది. తను ఎడిటరైతే వీడికేంటో? ఏమో ... లోగుట్టు పెరుమాళ్ళ కెరుక! అనుకున్నాడు మనసులోనే.

రెండు నిమిషా లాగాక సుందరమే మొదలు పెట్టాడు.

''కల్ప వృక్షాన్ని దగ్గర పెట్టుకుని ఊరంతా తిరిగినట్టుంది నా పని ...''






"అంటే...!"

"అదేనోయ్ ... ఈ మధ్య నాకో హాబీ అలవడిందిలే."

"ఏమిటో?" మూర్తిగారి ఆలోచనలు గజిబిజిగా అల్లుకుంటున్నయ్.

"మరేం లేదోయ్. చిన్ననాటి స్నేహితులం— నా కీమాత్రం సాయం చేయులే వనుకోను. అహో... నీ మీద నమ్మకం లేక కాదు, ఇలాంటివి నీకు కొత్తఅనీ కాదు ..."

అసహనంగా కదిలాడు రామ్మూర్తి. "ఏమిటో చెప్పవోయ్. త్వరగా వెళ్ళాలి ..."

చప్పున కుర్చీలోంచి ముందుకు జరిగి రహస్యంగా చెవి కొరికాడు.

"చూడు, మూర్తీ! ఏ మాట కామాటే ... ఈ సారి మీ కథల పోటీలో ఫస్ట్ ప్రైజు వెయ్యి రూపాయలా ... వన్ థౌజెండ్ ..."

"అవునూ ... అయితే!"

"అందుకేనోయ్ ... అది నా కొచ్చేలా చూడు."

అడపాదడపా చిన్న సైజు పత్రికలకి 'సుందరి' పేరుతో అడ్డమైన కథలూ రాసేది తనేనని చెప్పుకుంటున్న అతన్ని చూసి—"అదెలా కుదురుతుంది?" అన్నాడు.

ఫక్కున నవ్వి, "పిచ్చి మూర్తీ! నా కథల కెంత ప్రచారముందో తెలీదా? అందుకే చెప్తున్నా — సగం నువ్వు తీసుకో, సగం నాకు. మీ పత్రిక్కి ఎన్నిసార్లు పంపినా... అహో. అయినా ఇలాంటివి మీకు కొత్తేమీ కాదటగా ..."

"సుందరం!" నిటారుగా లేచి నిలబడ్డాడు రామ్మూర్తి. జీవితంలో ఏనాడూ రానంత కోపంతో ముఖం ఎర్రబడింది. తను ఎంతగానో అభిమానించి, గౌరవించే వృత్తిని గేలిచేసి, కళను డబ్బులో కొని పేరు తెచ్చుకోవాలనుకునే అతని నీచపు ఆలోచనకు అసహ్యం వేసింది.

మళ్ళీ భుజం మీద చెయ్యి వేసి, "కోపమెందుకు, గురూగారూ! ఇది మామూలేగా. కాకపోతే మీది డిమాండ్ ఉన్న పత్రిక కాబట్టి ... కానీ. ఇంకో వంద తీసుకో..."

"సుం...ద...రం..." పళ్ళ బిగువున కోపాన్ని నిగ్రహించుకున్నాడు. "ఇలా అడగడానికి నీకు సిగ్గు లేదూ ..."

పగలబడి నవ్వి, "మై డియర్ మూర్తీ! మడిగట్టుకుని కూర్చుంటే కప్ప బావిలో కూర్చుని సాగరాన్ని ఊహించినట్టే. పోనీ ... నా క్కావాల్సింది పేరు. వెయ్యి ... థౌజెండ్ ... అంతా నీకే... ఓ.కే."

"షటప్ ... కళని కక్కుర్తిపడి అమ్మి ..."

"బాష్... "పగలబడి నవ్వాడు. "కథ కళా? పిచ్చి ఎడిటర్! నువ్వు కాదంటే ఒరిగేది ఏదీ లేదు. ఏదో నాలుగంకెల జీతగాడివి — లొంగి వస్తావను కున్నాను. కానీ, మైండిట్! అంతా నీ చేతిలోనే లేదు. నా కథ ప్రత్యేక సంచికలో పడి తీరుతుంది. ప్రైజు గారంటీ ..."

"ఇంపాసిబుల్ ..." ఒళ్ళు మరిచి అరిచాడు రామ్మూర్తి.

# ఉమేష్ యోగ దర్శన్

(రెండవ భాగం)
గ్రంధకర్త : యోగిరాజ్ శ్రీ ఉమేష్ చంద్రజీ
ఇంగ్లీషు లేదా హిందీ ప్రతి ధర : రు. 30/–
పోష్టేజి : రు. 5/- అదనం.
ఇది యోగం పైన బ్రహ్మాండమైన వ్యాఖ్యానం. దీనిలో ప్రాణాయామం, నిర్లిప్తత, మనస్సు కేంద్రీకరణ, ధ్యానం. సమాధిలోని వేర్వేరు దశలు, వివరమైన చిత్రాలతో, సుగమంగా ఉండేటిరులో రాయబడినది. గంధ్రకర్త యొక్క స్వానుభవంపై ఆధారపడిన ఈ పుస్తకం, మీలో కుండలిని ఏ రకంగా జాగృతం చెయ్యాలో బోధపరుస్తుంది.

## శ్రీ రామ్‌తీర్థ్ యోగాశ్రమ్

Tel.....
దాదర్ (మధ్య రైల్వే), బొంబాయి 400 014. ఫోన్ : 442899.



బైద్యనాథ్ వారి సమర్పణ




# బైద్యనాథ్
# మాదీఫల రసాయనము

సదుపాయకరమైన 80 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందరి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్ని మాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయ కేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2
ఫోన్ నెం : 47068

**శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్**

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంధములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, యూపీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగార ములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/ MPR 18T


"చూస్తావుగా ..." విలాసంగా చేయి ఊపి, "సారీ! చీర సంసారివి—బిల్లు నీ నెత్తి నెందుకులే" అంటూ వెళ్ళిపోయాడు.

యాంత్రికంగా ఇంటివైపు అడుగులు వేస్తున్న రామ్మూర్తి మనసంతా చికాగ్గా తయారైంది. జీవితంలో కొన్ని ప్రిన్సిపల్స్‌ని నమ్ముకొని అద్భుతోపలు తొక్కని తనుఈవేళ ఎంత ఘోరంగా పరాభవింప బడ్డాడు! ఛాలెంజు ... కళకి ... తను నమ్ముకున్న కళకీ, తనకీ జీవిత మంత పెద్ద ఛాలెంజు!

రోజూ ఎనిమిదింటి కల్లా పక్కల మీద చేరిగే సంతానత్రయం ఈ రోజు తొమ్మిది దాటినా బుద్ధిగా చదువుకోటంతో ఆశ్చర్యంతో తలమునక లయ్యాడు.

నడవలో కొంగు పరచుకు పడుకునే శ్రీమతి—ఆ రోజు ఇస్త్రీ చీర సింగారించి మునిమాపై కుర్చీలో ఠీవిగ్గా కూర్చుని పేక్ష్మి తిరగేయడం మరో వింత!

కణగొణ ధ్వనితో ముగ్గురు పిల్లలే ఏనాడు లోకాల అల్లరీ చేసి క్షణం ప్రతక నీయని కొంప— ఈ రో జెంత హాయిగా, ప్రశాంతంగా!

ఏదో చల్లారిన అన్నం, ఆవకాయి బద్దతో ముగించే రాత్రి భోజనం ... ఇవాళ కూరా, పులుసూ, పచ్చడీనూ!

"ఏమిటోయ్ విశేషం?" కాళ్ళు కడుక్కొని పీట వాల్చుకుని కూర్చున్న భర్త ప్రశ్నకు భార్యామణి ముసిముసిగా నవ్వింది. కబుర్లతో కులాసాగా గడిచాక రాత్రి గదిలో ... పడుకోబోతూండగా తమలపాకు చిలకలు అందిస్తూ "ఏమండీ!" అంది మెల్లగా.

"ఏమిటే ..." అలసటతో నిద్ర ముంచు కొస్తూంటే బద్ధకంగా ఆవులించాడు.

"అబ్బ ... అప్పుడే నిద్రా ..." బుగ్గ పొడిచింది సరసంగా.

"మా కొకటి చూపించనా?"

"అబ్బ ... చంపకే ..."

"ఒక క్షణం ... చూడండి." దిండు క్రింది నించి చిన్న కాగితాల కట్ట తీసింది.

"ఏమిటే ఇది?"

"హాఁ... మీ కెప్పుడూ విసుగే. ఇలా చూడండి. పట్టుచీర కొనమని ఎన్నాళ్ళబట్టి అడుగుతున్నానండీ!"

"వచ్చాను. అర్నెల్లు. అయితే ..." చిరాగ్గా, అయిష్టంగా కళ్ళు తెరిచాడు.

"మరి ... కొన్నారా, పెట్టారా?"

"ఒసేయ్! ఎనిమిది వందల కంచిపట్టుచీర కొనే తాహతు ఉందటే నీ మొగుడికి ..." నవ్వేశాడు.

"అందుకే ... నే నో ఉపాయం కనిపెట్టాను."

శ్రీమతి ఆరో క్లాసు బుర్రకి కూడా ఉపాయాలే!

"ఏమిటే ..."

"ఇదు చూడండి."

కళ్ళజోడు పెట్టుకుని చూశాడు. 'కొత్త చీర' —కథ!

"ఎవ్వరాశారేవ్ ...!"

"నేనే!"

రామ్మూర్తి బుర్ర పూర్తిగా స్వాధీనం తప్పింది. కళ్ళు జలపాతాన్ని చూసినట్లు గింగిరాలు తిరిగాయి. తిరిగిన కళ్ళాల్చకుండా ఆసాంతం చదివి ఫక్కు మన్నాడు.

"నవ్వరారేం! అయినా, ఇంతకంటే బాగా ఎవ్వరు రాసి ఏడుస్తారట గనీ, దీన్ని మీ పత్రికలో వేసేయండి. వెయ్యి రూపాయలూ మనకే! నా కో నెట్టు చీర, మీ కూ..."

ఆరో క్లాసు బుర్ర అర డజను రాజ్యాల్ని అవలీలగా ఏలేట్లు జిగ్గు మనగానే గాలి తీసేసిన టైరులా నీరసంగా వాలిపోయాడు రామ్మూర్తి.

విస్మయం. సంభ్రమంతో విస్మయం మరి!

"సరే చూద్దాంలే" అన్నాడు ముఖం మీద తిట్టలేక.

"హమ్మయ్య" అని తృప్తిగా నిట్టూర్చి ముసుగు తన్నింది సౌభాగ్యలక్ష్మి.

జీవితంలో ఇది రెండో స్ట్రోక్! కిలగా నిద్ర పోతున్న రామ్మూర్తికి ఒక కథాసంకలనంలో 'నెట్టుచీర' అనే పేరుతో ఎవరో రాసిన కథ తన షెల్ఫులోనే ఉన్నట్టు గుర్తొచ్చింది.

తెల్లారి లేస్తూనే ముఖ ప్రక్షాళనం, కాఫీ సేవింపు అయ్యాక డాబామీద అలవాటు ప్రకారం వాలు కుర్చీలో కూర్చుని తాపీగా ఆలోచిస్తున్న మూర్తిగారి వెనకాలే రెండు పచ్చని చేతులు మెత్తగా కళ్ళు మూయడంతో 'సరోజా' అన్నాడు.

"నాన్నా!" అంటూ గారాలు పోతూ కుర్చీ నానుకుని గాజులు సవరిస్తూ, "నా కో రూపాయి కావాలి, నాన్నా!" అంది.

"ఎందుకమ్మా?"

"ఉత్తినే. . ."

"అదేం. సినిమాకా!"

"కాదు, నాన్నా! ఉండు ఇప్పుడే" అని కిందికి పరిగెత్తి నోటుపుస్తకం తెచ్చింది.

"ఏంటమ్మా" ఆసక్తిగా ముందుకు వంగిన ఆయన చేతులు వాటంతటవే పేజీల్ని తిప్పేశాయి. చదివేశాక ఒక్కసారి తలొంచుకున్న కూతురి వైపు పరీక్షగా చూశాడు. మతిభ్రమిస్తున్నట్టుగా అనిపించింది. ఎలాగో తేరుకున్నాక మెల్లిగా అడిగాడు. "ఏంటమ్మా ఇది?"

"కథ రాశాను—మీ పత్రికలో పోటీకి. నాన్నా! ఫస్ట్ ప్రైజు నాకే వచ్చేలా చూడవా?!" పక్కన బాంబు పడ్డట్టు అదిరి పోయాడు.

కుర్చీలోంచి లేవబోయి, అలానే నీరసంగా వాలిపోయాడు.

"నువ్వే రాశావామ్మా—నిజం చెప్పు, తల్లీ!"

"అవున్నాన్నా. నిజంగా నేనే రాశాను. బాగుందా!"

రామ్మూర్తి కళ్ళకు శూన్యం పొరలా కమ్మేసింది.

తొమ్మిదింటికి బస్‌స్టాప్ దాకా చిన్నకూతుర్ని దింపిన రామ్మూర్తి, ఎనిమిదేళ్ళ మున్ని 'నాన్నా' అంటూ స్కూల్ బాగ్‌లోంచి రెండు తెల్ల కాగితాలు తీసి చూపించింది. వాటిమీద అక్షరాలు వంకర టింకరగా.

"ఇంపోజిషనా! తప్పులు వుండవురా నువు రాస్తే" అన్నాడు.

"కాదు, నాన్నా! మరి అక్క కథ రాసిందిగా నీ పత్రిక్కి. అందుకే నేనూ బుల్లి కథ రాశాను. అన గనగా ఒక రాజు కథ, నాన్నా! నాకు డబ్బులు వస్తాయటగా నువ్విది వేసుకుంటే. వేసుకో, నాన్నా!"

యద్దనపూడి సులోచనారాణి

సైకో రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్

జాహ్నవి

వెల 12 రూ.

MSCo

క్రౌన్ సీరీస్

6-4-'81 విడుదల!

విడుదలకు ముందే ఆర్డరిస్తే 11 రూ.లకే!

అతను ఒక అడుగు సోఫా దగ్గరగా వేశాడు. మరు క్షణంలో మోకాళ్ళమీద కూలబడి ఆమె ఒడిలో తల దాచుకున్నాడు. "నేను నిజంగా పిచ్చివాడినేమో నాకు తెలియటం లేదు। నేను రాజానా? రవినా? నేను రవినే। నువ్వు కాదని అంటే నేను నిజంగా పిచ్చివాడినే అనుకుంటాను। నేను పిచ్చివాడినే అయితే నేను వైద్యం చేయించుకుంటాను. జాహ్నవీ! నేనెవరిని? రవినా? రాజానా? చెప్పు. ప్లీజ్ చెప్పు. నువ్వు చెబితే నేను నమ్ముతాను. నామీద నాకు నమ్మకం పోతోంది..." అతని కంఠం భావోద్వేగంతో కంపించింది.

జాహ్నవి అతని తలమీద చెయి వేసింది. అప్రయత్నంగా నిమిరింది. "నాకు కొద్దిరోజులు టైమ్ యివ్వు. నువ్వు రాజావో రవివో చెబుతాను. అంత వరకూ నువ్వు తొందర పడకు।" అంది.

ఆద్యంతం ఉత్కంఠతతో చదివించి, మీరు వూహించని ఎన్నెన్నో మలుపులతో గంగాప్రవాహంలా సాగిపోయే నవలారాజం। శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి సైకో రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్ "జాహ్నవి" కోసం మీ ఆర్డర్ నేడే మీ దగ్గర్లో వున్న బుక్‌సెల్లర్ వద్దగాని, న్యూస్ ఏజంట్ వద్దగాని బుక్ చేసుకోండి. 6—4—'81 లోపు బుక్ చేసుకుంటే రూ. 11 లకే। పోస్టులో తెప్పించు కోవాలంటే క్రింది చిరునామాకి రూ. 10 లు ఎమ్.ఓ. చేయండి. ఒక రూపాయికి వి.పి. పెట్టి, 6—4—'81 అందేలాగా పంపుతాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్-3

"ఎవ రన్నా రమ్మా."

మున్నీ ముఖం వెలిగింది. "అక్క!"

"ఎన్నిట?"

రామ్మూర్తి మనసు అదిరి పోయింది జవాబుకు!

"వెయ్యి!"


మనిషి జీవితంలో అనుకోని సంఘటనలు అపూర్వంగా జరిగేది ఆ జీవితంలో ఒకేసారి! అనుకుంటూ ప్రెస్సుకు వెళ్ళి స్పెషల్ సంచిక తాలూకు కథలు చూస్తున్న మూర్తిగారి కళ్ళు చప్పున ఆగిపోయాయి.

కథ!—ప్రసాదరావ్ సన్నాఫ్ రామ్మూర్తి!

తన కొడుకు. తన అడ్రసే!

ఆసాంతం చదివాక మరోమారు నవ్వుకున్నాడు. ఆ రోజు కాగితాలు చేతి మీద బరువుగా కదిలి పోయాయి.

ఫలానా రచనా సంస్థ రెకమెండేషన్. ఫలానా జూరపు చుట్టరికాలే చాటభారతంగా రాసి కథలకి కట్టిన బాపతూ. పర్సనల్ లెటర్సూ. వగైరా. వగైరా.




"ఛీ ఛీ వీళ్ళు కథలంటే కాగితాల కట్టలను కున్నారా?"అని చిరాగ్గా అన్నీ టేబుల్ మీద ట్రేలో పడేశాడు.

తల పగిలి పోతూంటే కాంటీన్‌లో కాఫీ తాగడానికి వెళ్ళాడు. అక్కడ జూనియర్ ఎడిటర్ చంద్రం, మిగిలిన స్టాఫ్ చేరి అప్పటికే ఏదో తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

కాఫీ కప్పందుకుని—"ఈ సారి సెలక్షన్ ఎవరికి, సార్? రాజు యేమో అరుణారాణి కంటాడు. నే నేమో ఉషాబాల కంటాను" అన్నాడు.

"వాళ్ళిద్దరి కథలూ వచ్చినట్టు లేదే."

గుంభనగా నవ్వాడు చంద్రం. "రావడానికేం, సార్! వీళ్ళిద్దర్లో ఎవరు పాపులరో వాళ్ళవి వేసేస్తే సరి."

"కథ రాకుండా ఎలానోయ్? వచ్చినా బాగుండాలి కదా!"

"ఆ మాట అనలేంగా. వాళ్ళది సెలెక్ట్ కాకపోతే మళ్ళీ పంపి ఏడవరు గదా."

"పోనీండి."

"మరి సర్క్యులేషన్ మాటో. అందుకే, సార్! ఉషాబాల ఫస్ట్. మన మేనేజర్ సార్ కూడా ఒప్పేసు కున్నారు" అన్నాడు చంద్రం లేస్తూ.

మరో గంటలో పోస్ట్‌లో వచ్చిన కథలు తిరగేసిన రామ్మూర్తి బద్ధకంగా కదిలి కుర్చీలోంచి లేచాడు. టైం పది దాటింది. కలం పేర్లు, ఆడ రచయితలు, మగ రచయిత్రులు. కలగా పులగం. చిల్లర గంపల్లే అంతా పుచ్చుసరుకే. పైగా నిశిత దృష్టికి ఒక్కో తప్పూ భూతద్దంలో దయ్యం లాగా కనిపిస్తూంది.

ఇంటికి చేరిన వాడల్లా వాకిట్లో తన కోసం కుర్చీలో కూర్చున్న మనుషుల్ని చూసి ఎవరా అన్నట్టు పరికించాడు.

"నమస్కారం, ఎడిటర్‌గారూ!"

"నమస్తే!" ముక్తసరిగా ముగించాడు.

అంతలోనే శ్రీమతీ రత్నం సామ్రాజ్య లక్ష్మి తలుపు చాటునుండి లోపలికి పిలిచింది.

"ఏమండీ! ఆయ నెవరో యువ రచయితట. ఆయన కథ మన పత్రికలో వేసుకుంటే మూడొంద లిస్తా నన్నాడు. ఇదిగో అడ్వాన్సు వంద రూపాయ..!!

సర్రున నోటు లాక్కుని చరచరా బయటకు నడిచి నోటు గిరాటేశాడు.

"అయ్యా! అలాంటి పనులు నావల్లకావు. మీరు వెళ్ళి రావచ్చు."

పక్కనే లుంగీతోవున్న లావుపాటివాడు—"సాబ్! మా కీ పనికావాల. కాదంటే మరో నూరు తీస్కో" అన్నాడు కరుగ్గా.

"షటప్. ఇదేమీ దోచుకు తినే సొమ్ము కాదు. యూ కెన్ గో."

"మేరే కో జానే!" మీసం మెలేశాడు.

"ఆ. నీలాంటి వాళ్ళని చాలామందిని చూశా. ముందు నడు." బయటకు తోసేసి దబ్బున తలు పేశాడు.

"నిక్షేపం లాంటి నాలుగొంద..."

చెంప చెళ్ళుమంది.

పదేళ్ళ కాపురంలో తొలిసారిగా భార్యమీద చెయి చేసుకున్నాడు!

మర్నాడు పదింటికల్లా ఆఫీసు రూములో అడుగు పెట్టాడో, లేదో—క్రితంరోజు—ఆఖరురోజు వచ్చిన దస్తరం దర్శన మిచ్చింది. అవే రెండొందలపైనుంటాయి!

రామ్మూర్తి కళ్ళలోకి చిత్రమైన మెరుపు వచ్చింది. నిజానికి తను ఎడిటరైనాక ఈ పత్రిక సర్క్యులేషన్ పెరగటమేగాక, ప్రజలలో ఒక ప్రత్యేకాభిమానాన్ని చూరగొంది. నిజంగా ఈ విజయంలో చాలా భాగం తన కృషే అని చెప్పాలి. పదేళ్ళు సబ్ ఎడిటర్‌గా, మరో ఎనిమిదేళ్ళు అసిస్టెంటుగా చేసి—రెండేళ్ళ తన ఎడిటర్ హయాంలోనే ఎంతో వృద్ధిలోకి తేగలిగాడు. బిరుదులు సత్కారాలు లెక్కచేయని స్వచ్ఛంద కళాకారుని గుండెలో గుప్తమైన సంతృప్తి అది! మూర్తి నవ్వుకున్నాడు.

మధ్యాహ్నానికల్లా ప్రైజు సెలక్షన్ చేసి ఊపిరి పీల్చాడు. అంతలోనే ఫోన్ రింగైంది.

"ఎమ్మెల్యే రావ్‌నాయుడు హియర్..."

అంతే!

ఆ తర్వాత సంగతి క్షణాల్లో అర్థమై పోయింది. ఆయనగారి ముద్దుల కూతురికి రచయిత్రి కావాలని మోజట! అదీ ప్రైజ కొట్టేసిన మొదటి కథ అని వేయించుకోవాలని వుందిట!

టక్కున ఫోన్ పెట్టేశాడు. తన మాట వినకపోతే పబ్లిషర్‌కి చెప్పి ఉద్యోగానికి తిలోదకా లిప్పించ గలమని హెచ్చరిక.

రామ్మూర్తి కళ్ళలో రక్తం చిమ్మింది. కపి. కళని...ఛీ...ఎంత హీనంగా పంచుకోవాలని, దోచుకోవాలని...ఏమైనాసరే! తను సర్వనాశనమైనా ఈ నికృష్టపు పనికి తలవంచడు. ప్రైజనేది కథకీ, ఆ కళకీ బహుమానం. కానీ అది అంగట్లో మిఠాయి కాదే !

పబ్లిషర్ రూములో అడుగు పెడుతూంటే గుండె వణికింది అపశృతిలా. కాళ్ళు తడబడినయ్ దుశ్శకునంలా. ఛీ. సిల్లీ.

సెలక్షన్ చూసి ఆయన మండిపడ్డాడు.

"ఏమిటిది? మనం పచ్చగా బ్రతకడం నీ కిష్టం లేదేంటి?"

"అదేంటండీ."

"కాకపోతే మరేంటి? ఎమ్మెల్యేగారి కాల్ విన్నావా?"

"క్షమించండి. రసంలేని పిప్పిని పాఠకుల నెత్తిన చిప్పిలే రసపుకండె అని నమ్మించి రుద్దడం అంత మంచిదికాదు..."

"అని నిన్నెవడు చెప్పమన్నాడు? ఎవరివో ఊరూ పేరూ లేని చిల్లర రచనలని ప్రచురిస్తే పేరున్న వాళ్ళెవరన్నా మళ్ళీ మనముఖం చూస్తారా?"

"పేరు లేనంత మాత్రాన చిల్లర రచనెలా అవుతుందండీ? రేసు పందెంలాంటి ప్రస్తుత

పరిస్థితుల్లో వెన కబడి వుండవచ్చు. లేదా ఇప్పుడే చైతన్యం విరుస్తున్న కొత్త కలాలు...''

''ఆపవయ్యా సోది. ఈ డైలాగులన్నీ ఏ డ్రామాలో నైనా రాసుకో. అయినా, నీకేం తెలుసు ఎడిటింగు. ఏదో సీనియారిటీలో కొట్టుకొచ్చావు గానీ...''

రామ్మూర్తి ముఖం కందగడ్డలా అయింది.

''మరేంటయ్యా? జీవితానికీ, కళకీ ముడి పెట్టకూడదోయ్. కళ కళ కోసమే అంటే వాడి గతి అధోగతే. కళ జీవితానికే అంటే వాడి గతి కుక్కలక్కూడా పట్టదు. కళ వ్యాపారానికే. మనీ సంపాదించ...''

''అది వ్యక్తిగతంగా అనుకోండి. కానీ, పత్రిక పదిమందికీ...''

''అక్కడే కిటుకుందోయ్. స్టార్ డమ్....అది చూడాలి. ఆ తర్వాత ఏ చెత్త రాసినా, జనం విరగబడి కొంటారు.''

''అది మోసం కాదా—కళ పేరుతో...''

''నాన్సెన్స్. కళ—మోసం. కళ ఎక్కడుందో చూపించవోయ్. మోసం లేని దెక్కడ? పాలల్లో—కలిపిన నీళ్ళయినా, నీళ్ళలో కలిపిన పాలైనా ఆకలితో ఉన్న మనిషికి తెల్లరంగు చాలు. పాఠకులపై మనం విసరాల్సిన వల అది. ఆ రంగుల వలతో మనం ముత్యాలు రాల్చాలి.''

మరుక్షణం అక్కడ ఉంటే ఏమవుతుందో అర్థంకాని టెన్షన్. నరనరాల్లోనూ ఆవేశం అగ్గిలా దహిస్తూ—

''క్షమించండి. గుడ్డిగా చదివే పాఠకులనైనా మోసం చేయడం నాకు చేతకాని పని. గుడ్డి వాళ్ళని దోచుకోవడానికి నేను సాయపడలేను.''

''అంటే?''

''ఇదిగో రాజీనామా!'' కాగితంమీద సిరా ఆవేశం కక్కింది.

''మరోసారి ఆలోచించుకో—పిల్లలు గలవాడివి.''

తన వెనకనించి సానుభూతి బాణం—హు. అదో నటన. తను వెళితే సిద్ధంగా ఆయన తమ్ముడే ఎడిట రవుతాడు. అవాలనే..

''థాంక్స్. గుడ్‌బై.''

వచ్చేశాడు.

వారం తర్వాత—

ఆరోజు దీపావళి. రంగు రంగుల శోభలతో, రంగుల తోరణాలతో లోకం ఇచ్ఛగా వెలుగుతోంది.

నలభై యేళ్ళ నిరుద్యోగి రామ్మూర్తి. తాపీగా రోడ్డుమీద. సంబరపడే పిల్లలకి కొత్త బట్టలు కుట్టించలేకపోయినా, ఆ నెలలో మిగిలిన ఆఖరి అయిదు రూపాయలతో టపాకాయలు కొని నడుస్తూ.

''హలో మూర్తీ!'' ఎదురుగా అదే నిరుపు! సుందరం.

''చాలా థాంక్సోయ్. నీ దయవల్ల థర్డ్ ప్రయిజైనా సంపాదించగలిగా.''

వ్యంగ్యం మాట చివర ములుకులా, గుండెలలోకి సూటిగా.

''మంచిది.'' కదలబోయాడు.

''ఇప్పటికైనా నమ్ము. కళ కథలో తప్ప జీవితంలో లేదు.'' కొరడాలాంటి మాట ఝళిపించి రివ్వున సాగిపోయాడు.

రామ్మూర్తి వింతగా నవ్వుకున్నాడు. కళ!

డాబామీంచి ఊరంతా దీపాల పందిరిలా మెరుస్తోంది. చీకట్లో చెలరేగే జ్వాలాకాంతులు. కాలిపోయే బూడిదలాంటి వెలుగు.

పడక్కుర్చీలో అలాగే పడుకున్న రామ్మూర్తికి కింద కోలాహలం విన్పిస్తూనే ఉంది. తన కథ పడలేదని మూతి ముడిచిన అర్ధాంగి దీపాలు వెలిగిస్తోంది. పిల్లలు పాత బట్టలకే కొత్త మడతవేసి మతాబాలు కాలుస్తున్నారు. అన్నీ నవ్వు ముఖాలే! వాళ్ళకి కళని గురించిన బాధ లేదు. వాళ్ళ కళలు కథల్లోనే.


కనీసం వ్యక్తురాలు కాని పధ్నాలుగేళ్ళ కూతురు—ఇద్దరు ప్రేయసీ ప్రియుల విరహవేదననీ, ప్రణయ శృంగార విహారాన్నీ యథేచ్ఛగా వర్ణించి ప్రచురించమని తనకే ఇచ్చింది! డిటెక్టివ్ చదివీ — చెడ చదివీ, సినిమాలు చూసీ బుర్ర చెడిన కొడుకు హత్యల కథ రాసి పంపాడు. ఏ ఆలోచనా లేని దనుకున్న శ్రీమతి మొద్దుబుర్ర షెల్ఫ్‌లో పాత కథని మక్కీగా కాపీచేసి పేర్లు మార్చేసింది... మున్నీ కూడా ...!

అంతా రాసేవాళ్ళే. కలం, కాగితం — ఈ రెండే కళలు. మూర్తి పక్కున నవ్వుకున్నాడు. కళ ఎందుకు? ఎక్కడో విన్న ప్రశ్న. తరాలుగా జవాబు దొరకని శేష ప్రశ్న. కానీ, రామ్మూర్తికి దాన్ని కొద్దిగా మార్చాలనిపించింది — కళ ఎక్కడుంది? అని.

ఇవాల్టి రంగుల మతాబాలు రేపటికి బూడిద. ఇవాళ సంబరం రేపు శివరాత్రి! రేపు — రేపటిని గురించిన ఊహ ఏ గతంలోది?

రామ్మూర్తి మనసు శతథా విశీర్ణమై పోయింది.

''కళ పేరుతో నిక్షేపంలాంటి ఉద్యోగం నాశనం చేసుకుని నా పిల్లల్ని నట్టేట ముంచుతానా?''




క్రితంరోజు మామగారు వచ్చి అరిచినా, చేతకానివాడని పరిచయస్థులు వెక్కిరించినా తను బాధపడలేదు.

గతాన్ని గురించిన దిగుల్లేదు. కాలం గడవక పోతుందా?

పక్కనే స్టూల్ మీద కొత్త సంచిక 'స్వర్ణ ముఖి' పత్రిక! దీపావళి ప్రత్యేకం. మనుషుల బల హీనతలపై రంగుల గాలం!

యాంత్రికంగా పేజీలు రెపరెపలాడినయ్...

ఎమ్మెల్యే గారి అమ్మాయి ఫస్ట్. ఉషాబాల సెకండ్. 'సుందరి' థర్డ్!

మరో మారు నవ్వు వచ్చింది. కథ కళ కాదా!

—తూర్పు తెలవారుతూండగా మెలకువ వచ్చింది రామ్మూర్తికి. అంటే — రాత్రంతా తను ఇక్కడే పడుకున్నాడన్న మాట అనుకున్నాడు, పడక్కుర్చీ చూసుకుని. ఈ అసమర్థుడు ఎక్కడ పడుకున్నా ఇప్పుడు ఇంట్లో చింత లేదు.

బద్ధకంగా విచ్చుకున్న కళ్ళలోకి సూటిగా, దూరంగా ఎక్కడో కొండల మధ్య నించి ఒక ఎర్రని వెలుగు కిరణం — తూర్పు తెల్లవారి అరుణతేజం వెల్లివెరిసింది. భాషలో విరగబూసిన కవిత్వ కళా సౌరభం నిజ జీవితంలో. రాత్రి వెలుగు ఇప్పుడు లేదు. స్మృతి మెదిలింది.

గాలికి రెపరెపలాడి ఎగిరిన మొదటి పేజీ మీద 'స్వర్ణముఖి' కొత్త ఎడిటర్ ప్రకాష్!

మళ్ళీ నవ్వొచ్చింది. ఇక దొడ్డిదారిన పడే పశువు లను ఆపేదెవరు? పాతలై మసగ్గా కన్పిస్తున్న కళ్ళద్దాల్లోంచి రామ్మూర్తికి లోకమంతా మసగ్గా కన్పిస్తోంది. కానీ, తూర్పు కొండల కాంతిపుంజం తేజోమానంగా కంటి రెప్పల్ని వెచ్చగా తాకుతోంది.

చీకట్లో చిరుకాంతిలా ఏదో చిన్న వెలుగులాంటి రేఖ ... అతని పెదవుల మీద లాస్యం చేసింది. ఏదో సంతృప్తి. జీవితంలో అన్నీ పోగొట్టుకున్నా, గుండెలో ఏ మూలో మెరిసే చిరుగర్వం— తను

కళను అమ్ముకోలేదు; తాను కాసుకు బానిస కాలేదు.

కళ్ళ వెంబడి జారిన అశ్రుబిందువు గడ్డం మీదుగా అరచేతిలో వెచ్చగా!

గుండెలో ంచి ఆవిరి లాంటి ఉప్పెన!

కప్పించే ప్రకృతిని, కనిపించని అనంతాన్ని ... నిలదీసి ప్రశ్నించా లనిపించింది—

కళ ఎక్కడుంది? అని.

కానీ —

ఎవర్ని?

● ● ●

సరిగ్గా రెండు రోజుల తర్వాత —

మళ్ళీ అదే గది — తలుపులు తెరుచుకోలేదు. టైం పదికి పదినిముసాలు తక్కువ.

కళ్ళు యుగాల నాటి దాహంతో తెరుచుకునే తలుపుల మీదే అంటుకు పోయినై.

మనసనేది దూది పింజలా గమ్య రహితంగా తిరుగుతూంది.

మరో అర గంటకి —

తలుపులు తెరుచుకుని — నోటీస్ బోర్డులో నీలం రంగు క్లాత్ మీద పిన్ చేసిన తెల్లకాగితం మీద నల్లని అక్షరాలతో మూడే మూడు పేర్లు— తను లేదు!

చివ్వున ఎగిసిన కెరటం చల్లారినట్టు, వాలి పోయినట్టు, కండువా తీసి మెల్లిగా కంటికొసని తడిమాను.

ఎంతో ఆశగా, మరెంతో నమ్మకంగా—ఈ ఉద్యోగం వస్తుందని తనలో మరో మనిషి ఘోషిస్తున్నాడు— ఏమైందని, తన కథకేమైందని కాదన్నారు.

ఇంకా నాలో ఏ మూలో ఉన్న కదలిక ముందుకు కదలి మేనేజరు రూములోకి వెళ్ళింది.

మర్యాదగా కూర్చోబెట్టి కాఫీ ఇచ్చారు.

అక్కడున్న ఎడిటర్ ఛీఫ్ ప్లస్ పబ్లిషర్— పాతికేళ్ళు దాటని కుర్రాడు. సెలక్టయిన ముగ్గురూ ఇంతకన్నా చిన్నవాళ్ళే. కానీ — కానీ —అవసరం.

ప్రశ్నల్లేకుండానే జవాబు మొదలైంది.

"క్షమించండి, మూర్తిగారూ! మీ కథ బాగానే ఉంది కానీ, దాంట్లో 'ధ్వని' చక్కగా ఉన్నా 'శిల్పం' దెబ్బతింది. అందుకే మీరు సెలక్టు కాలేదు. పైగా సబ్జక్టు పదిమందికి ఆహ్లాదం కలిగించేలా ఉండాలి. మీరేమో ..."

కళ్ళజోడులోంచి — గుండెలోతుల్లోంచి — తలెత్తాను.

"నా నలభై ఏళ్ళలో ఏ నాడూ కథలు రాయ లేదు, బాబూ! ఇరవై ఏళ్ళు పత్రికల్లో పనిచేశాను. కొన్ని వందలు, వేల కథల్ని ఈ చేతుల మీదుగా చూశాను. నిజమే! నాకు రాయడం రాదు. నేర్చు కుంటాను. కానీ, బాబూ! నా సందేహం తీర్చు— శిల్పం అంటే ఏమిటి?"

'శిల్పమంటే ... శిల్పమంటే —' ఫక్కున నవ్వారు అయిదుగురూ! ఆ కుర్రాడే అందుకున్నాడు.

"శిల్పం తెలీకుండా కథెలా రాస్తా రండీ — ఇన్నాళ్ళు పత్రికల్లో కథలు చూసినా మీకు శిల్పం అంటే తెలీదా? శిల్పమంటే "గాలివాన" లోనూ, 'ఒక పూవు పూసింది" లోనూ, "ఎల్లోరాలో ఏకాంత సేవ", "కార్నర్ సీట్" ...ఎన్నని చెప్పేది. ఏ గొప్ప రచన చూసినా దాన్నిండా శిల్పమే కదటండీ!"

కాబోలన్నట్టు తలూపాను.

వెన్నెలంటే ఏమని చెప్పాలి?—అంటే చంద మామలో ఉన్నది వెన్నెలంటే చాలదూ అన్న ట్టుం దా జవాబు. కానీ అనుభవం చెప్పే దృశ్యా నికీ, అనుభూతి నిచ్చే స్పందనకీ మధ్య శిల్పం అస్పష్ట రూపం.

"కథకి వస్తువు, చిత్రణ, శైలి, శిల్పం వికాసం, రచన... వీటన్నిటినీ మించి సామాజిక స్పృహ ఉండాలండీ. మీకథలో ఆ స్పృహ లేదు."

స్పృహే లేనట్టు కదిలాను. నావెనక గుసగుసలు. .

బయటకొస్తూ వెనక్కి తిరిగాను. ఐదుగురూ కూర్చున్న టేబుల్ మధ్య అడుగెత్తు పాలరాతి శిల్పం నవ్వుతూంది— నగ్నంగా!

● ● ●

ఏ కథరాస్తే జ్ఞాన పీఠ్ అవార్డు వస్తుందో, మరే కథరాస్తే జైలు వారెంటొస్తుందో తెలీ కుండానే నాలుగు పదులు గడిచి పోయాయి.

కనక దుర్గ కొండమీద ఒక పక్కగా నిలబడ్డాను. చీకటి చిక్కబడింది. జనం పలచ బడుతున్నారు.

గృహిణిని బాగా అర్థం చేసుకోగలిగేది మరొక గృహిణి!



దీన్ని దృష్టిలో వుంచుకునే అసలు ఈ కొత్త రాలిమిక్స్ సూపర్ డీలక్స్ ఎలావుండోనని అడిగాం.

పరీక్షించి చూడండి, మరే యితర మిక్సర్ లోనూ యిన్ని మేలైన పిళ్ళు లేవు.

అన్నిటికీ అనువైన బ్లేడ్లు
స్థిరమై, మరింత పదునై, అన్నిటికీ అనువైన బ్లేడు. ఇవి అన్ని రకాల పదార్థాలనీ బీలుగా రుబ్బటానికోసం ప్రత్యేకమైన ఆకారంలో తయారుచేయబడ్డాయి. ఇప్పటిక బ్లేడు మార్చవలసిన అవసరమే లేదు. అందుకే మరి, వేరే తీసి బిగించే బ్లేడలాగ అటువంటప్పుడు జరగ గల ప్రమాదాలకి తావులేదు.

రెండు రకాలైన లాభాలు
దీంతోపాటే రెండు బౌల్స్—స్టెయిన్‌లెస్ స్టీల్ దానితో పప్పులా, మసాలాలా, తడివి, పొడివి రుబ్బేందుకూ, బిగువుతో చేయబడిన ప్లాస్టిక్ ది, మిల్క్-షేక్, లస్సి కోసమూను.

ఇబ్బంది పెట్టని కొత్త మోటరు
అధిక శక్తి గల కొత్త మోటరు రుబ్బటంలోని శ్రమను తేలిక చేసేస్తుంది.

పీలైన ఇంచర్ బటన్
దీంకివున్న పీలైన పుష్-బటన్, బిగుసుకుపోదు.
ర్యాలీస్‌వారి వెంటనే అందే అమ్మకం తర్వాత సేవా సౌకర్యం, ఎక్కడైనా, ఎప్పుడైనా.

ప్రవేశ పెట్టే సమయంలో ప్రత్యేకమైన ధరలో

కొత్త రాలిమిక్స్ సూపర్ డీలక్స్

ప్రేరణ మీది
అనుసరణ ర్యాలీస్ వారిది.

ULKA-RM-9/81 Tel

దూరంగా బారేజీ— దుకాణం తెరిచిన సింగారిలా ఉంది.

గాలిమీద చిందులేసిన వెన్నెల రవ్వలు రవ్వలుగా ఆకాశంలోకి ఎగిరి అతుక్కుపోయింది. మళ్ళీ చిందేసి మరింత తుంపరగా చీలిపోయి ఇసక అంచుని కౌగలించుకుంది.

శిల్పం— శిల్పం—శిల్పం!

ప్రొద్దున్నించీ సాహితీ సరస్వతి పుట్టిల్లు— విజయవాడంతా తెగ తిరిగాను. శిల్పం. . .బాబూ శిల్పం...కాసింత శిల్ప సృష్టి చేయగలగాలి. వీథిలో రాళ్ళని రోళ్ళుగా మలిచేవాడి చేతిలో ఉలి లయగా ఊగుతూంటే పొందే ఆకారాన్ని చూశాను. . శిల లయమై శిల్ప మవుతూంది. . కానీ దానిపేరు రోలు!

ఊహ లయమై అక్షరాకృతిలో ఘనీభవించి కథవుతుంది. కథని తను రాయలేడా? ఏమో!

ఒక్కసారిగా హఠాత్తుగా చేతులుసాచి ఆకాశంలోకి, అనంతంలోకి ఆరవాలన్పించింది. పిడికెడంత శిల్పాన్ని నా గుండెలో అద్దండి. కాదు, నా కాగితాల మీద అద్దండి. అదే చాలు! నాకు జీవితమే తెలుసు, శిల్పం తెలీదు. శిల్పం కోసమే జీవించే స్థితికి నేను రాలే దింకా...

''మూర్తీ!''

తల తిప్పాను—సుందరం!

మళ్ళీ ఐదేళ్ళ తర్వాత ఎంతాశ్చర్యం! !

''ప్చ్. . స్వర్ణముఖిలోంచి వచ్చేశావటగా. నువ్వింత సిల్లీ ఫెలో వనుకోలేదోయ్. పద.''

నా ప్రసక్తి లేనట్టు లాక్కెళ్ళి పోతున్నాడు. దార్లో వాడి జేబులో డబ్బులు బార్‌లోకీ, బార్‌లో బారెడు సీసాలు రిక్షాలోకీ చేరాయి.

రిక్షా బారేజీ మీద ఆగింది.

దూరంగా ఇసిక మధ్య కూర్చున్నాక సిగరెట్ వెల్గించాక అన్నాడు. '' ఉ.. కథరాయమంటే జీవితాన్నా రాసేది?''

సంభాషణ తూటాలా సూటిగా ఖస్సుమంది.

''నాకెలా తెలుసా అనా. ఐ పిటీ యూ, మూర్తీ! ఎందుకంటే—మీ ముప్ఫయ్‌మంది కథల్నీ జడ్జ్ చేసింది నేనే తెల్సా? అంటే 'సుందరి' అనబడే ఈ కలానికి ఈరోజు ఎంత ఆదరణ, గౌరవం ఉన్నాయో ఆలోచించు. వరసగా నాలుగు పత్రికల్లో ఒకేసారి సీరియల్స్ రాస్తున్నా. మనం అక్షరం రాసినా అదే భాగ్యంగా వేసుకుంటారు. ఇదేనోయ్ జీవితంలో ఛార్మ్ అంటే. .''


సీసా కార్క్ ఎగిరి పోయింది.

''నేనని తెలిసే. .''

''యా. తెలిసే 'నో' అన్నాను. నీ కథ బాగుండదని కాదు. ఇట్స్ ఫైన్ బట్ నువ్వా పోస్ట్‌కి పనికి రావని. .''

చెళ్ళున చరిచినట్టు అదిరాను.

''యా. ఐదేళ్ళ దుర్భర జీవితం నిన్ను కత్తిలా నరికినా...ప్రాక్టికల్‌గా మారక పోయావంటే! నువ్వింకెలా బాగుపడగలవు. ఇంపాసిబుల్. అయినా నీలాంటి వాడు కమర్షియల్ ఫీల్డ్‌లో యూజ్‌లెస్. సో వద్దని రిజెక్ట్ చేశాను. బట్ నీకేం పిచ్చో అర్థం కాదు. ''




నా ప్రయత్నం లేకుండానే జి. బి. బాటిల్ నాచేతిలో పెట్టాడు.

''ఏం టూ ఫేసు? సిప్పింగ్ ఎలాగా అనా! పూర్ కిడ్. బీర్‌కి సిప్పింగేమిటోయ్? అంతా గల్పింగే. నేనైతే ఆపకుండా అరడజను లాగిం చేస్తాను. .''

నాచెయ్యి కదిలింది. క్షణాలు కదులు తున్నయ్. ఆకాశంలో చుక్కలు తెగి ఒక్కటొక్కటిగా కంటి రెప్పల మీద బరువుగా వేళ్ళాడు తున్నయ్.

ఒకటి—రెండు—మూడు బాటిల్స్ లైన్లో నుంచుంటున్నయ్. చేతిలో సిగరెట్. కాలి పోతున్న ఊహ..లో. ఊగిపోతూ — ''మహా కవంతటివాడు ఫాసిస్టు నాయకులకోసం కైశికీ గానం చేశాక మన మెంతోయ్? ఆ రచయిత ఆదర్శంగా, అందంగా, ఆకర్షణీయంగా రాసి లౌకికంగా బ్రతకాలోయ్. ఐడియల్‌గా రాసి ప్రాక్టికల్‌గా బ్రతికే వాడే తెలివైన జెమ్!నో డౌట్ మన సొప్పుకోదు—దాన్ని పాతేయాలి. అది లావాలా పొంగి నప్పుడల్లా చల్లని బీరు దాని మీద పోయాలి. జో కొట్టాలి. ఈ ఐదేళ్ళలో ఏమైంది చెప్పు? ఉద్యోగం ఊడింది. మరే దిక్కూ లేదు. నీ భార్య రోగంతో చచ్చిపోయింది. కూతురా ఎవడితోనో లేచిపోయి తిరిగొచ్చి గాంధినగరంలో 'దుకాణం' పెట్టింది. కొడుకు బ్రాకెట్లకీ సినిమా హాళ్ళలో బ్లాక్ టిక్కెట్లకీ అంకితమై పోయాడు. నువ్వు? కడుపులో పేగుల్ని, చర్మం కింది ఎముకల్ని లెక్కేస్తూ కాలాన్ని బుద్ధి లేకుండా వదిలేస్తున్నావ్. అన్నట్టు తెల్సా నీ పదారేళ్ళ సరోజని నిన్న కొనుక్కుని సిన్మాహాల్ కెడితే అవుస్ ఫుల్ అయిపోతే—నీ కొడుకే బ్లాకులో టిక్కెట్లమ్మాడు. ఇదిగో ఇంకా మిగిలిన టిక్కెట్టు తునకలు. .''

నా ముఖం మీద నించి రెండు కాగితం ముక్కలు రాలి, నాకందనంత దూరంగా ఎగిరి పోయాయ్..

తొడమీద చెళ్ళున కొట్టి ''కై పెక్కిందా అప్పుడే, బ్రదర్! లైఫ్‌కి లాంగ్ జర్నీ బిట్వీన్ ఐడియలిజమ్ అండ్ రియలిజమ్. నీకు ఇంకా అర్థంకాలా! బ్రతకవోయ్. బ్రతుకు. నీ కథకి శిల్పం లేదని చెప్పమంది నేనే. శిల్పంలేనిది కథక్కాదోయ్— నీ బుర్రకి. బ్రేక్ కావాలోయ్. చెప్పు — ఆరోజు ''ఇంపాసిబుల్'' అన్నానే. ఇవాళ చెప్పు — ఎవరు గెలిచారు?''

నా కళ్ళ కింద నీళ్ళు నాగుపాముల్లా జరజరా పాకిపోతున్నాయి. నెల రోజులుగా ఒంటి పూట ఏదో దొరికింది తిని, మూడ్రోజుల్నించి అదీ లేక అంతా శూన్యంలా కళ్ళు మూసుకుని తెరిచాను.

''సుందరం! నాకేదైనా...''

''డబ్స్ గుడ్. ఆ మాటకి రా. వెల్. నీ నీతి సూత్రాల్ని తెంచేసి కాష్టంలో పారేయి. అలాగైతే రెడీ... పద...''

రెండు తూలుతున్న శవాల్లా మా నీడలు కదిలినయి. తూలుతూ నిషాలో తను, నిలబడ్డ బొమ్మలా నేను!

సందులు గొందులు తిరిగి ఒక పబ్లిషింగ్ హౌస్ ముందాగాం. ముందు గది దాటాక లోపల పని బిజీగా జరుగుతోంది. రకరకాల సైజుల పుస్తకాలు అచ్చవుతున్నాయి. సుందరం ఎవరినో పలుకరించాడు. ఒక లావుపాటాయన బస్తాలా కదిలాడు.

''కథకి పాతిక ఇస్తా. రోజూ ఒక కథ రాయాలి. నెలకి పది పుస్తకాలైనా వెయ్యాలి. ప్రతి కథకీ పాతిక. ఆ లెక్కన విూ ఓపిక!''

తల యాంత్రికంగా కదిలింది.

శరీరంలోంచి మనసు విడిపోతున్నట్టుగా శరీరం తేలిపోతోంది. ఇద్దరం బయట కొచ్చాం.

సెంటరు మధ్య—

రాత్రి నగ్నంగా రోదిస్తోంది. ఆకాశం అంచు నించి ''బుచ్చిబాబు'' జాలిగా నా వైపు చూస్తున్నాడు. ఇంకా పైన అప్సరసల మధ్య ''చలం'' ఒక క్షణం నన్ను చూసి నవ్వుకున్నాడు వేదాంతిలా. ఇరవయ్యేళ్ళ జీవితంలో నేను ఎడిట్ చేసిన కథలన్నీ నా చుట్టూ గాల్లో దయ్యాల్లా పరిభ్రమిస్తున్నాయి.

వైద్యవిజ్ఞానం

# సురక్షిత కాలం: రిథం పద్ధతి

**సరే** - అండం విడుదల అయ్యే కాలాన్ని నిర్ణయించుకున్నాం కదా? ఇక సురక్షిత కాలం నిర్ణయించుకోవటం ఎలా? రిథం పద్ధతి సాధక బాధకా లేమిటి?

28 రోజుల కొక పర్యాయం బహిష్టు అయ్యే స్త్రీలలో 12—14 రోజుల మధ్య అండం విడుదల అవుతుందని తెలుసుకున్నాం. పురుష కణాల జీవిత కాలంకోసం మూడు రోజులు ముందూ, మూడు రోజులు వెనకా తీసివేయాలి. అంటే, ఋతు చక్రంలో 10—18 రోజుల మధ్య కాలంలో ఫలవంతమైనదని గ్రహించాలి. ఋతుస్రావారంభ దినం నుంచీ 10 రోజుల వరకూ, మళ్ళీ 19 వ రోజు నుంచీ తరవాతి ఋతు స్రావారంభ దినం వరకూ గర్భధారణకు అవకాశం ఉండదు కాబట్టి ఈ కాలాన్ని సురక్షిత కాలం అంటారు. ఇది స్త్రీ లందరికీ ఒకే రకంగా ఉండదు సరికదా, ఒకే స్త్రీలో కూడా ఇది ఋతు గతిని బట్టి మారుతూ ఉంటుంది. బహిష్టుకాలంలో ఎక్కువ తక్కువలు వస్తే సురక్షిత కాలం రోజులు కూడా మారుతాయి. ఏడాది పొడుగునా గుర్తించిన ఋతుగతి కాలెండరు ప్రకారం ఋతుస్రావం 26—32 రోజుల మధ్య ఉంటే, ఆ స్త్రీలో అండోత్పత్తి కాలం 11—19 రోజుల మధ్య ఉంటుంది. ఈ కాలానికి ముందూ, వెనకా మూడేసి రోజులు కూడాలి. అంటే 8—22 రోజుల మధ్య గర్భోత్పత్తికి అవకాశం ఉన్న దన్న మాట. మాటవరసకు మొదటి తేదీని బయట చేరిన స్త్రీకి 1 నుంచీ 7 వ తేదీ దాకానూ, 23 నుంచీ మళ్ళీ బయట చేరేదాకానూ సురక్షిత కాలం అని గుర్తించాలి.

ప్రతి స్త్రీ ఋతు చరిత్రలోనూ మూడు ప్రస్ఫుటమైన కాలాలు ఉన్నాయి. మొదటిది అండోత్పత్తికి ముందు ఉండే వంధ్యత్వ కాలం. రెండవది అండోత్పత్తికి ముందు వెనకల వుండే ఫలవంతమైన కాలం. మూడవది అండం విడుదల అయిన తరవాతి వంధ్యత్వకాలం. అండం విడుదల కాకముందు వంధ్యత్వ కాలం కంటే తరవాతి వంధ్యత్వ కాలం ఎక్కువ విశ్వసనీయమైనది. ఎందువల్లనంటే, రేతస్సు కణాలు అరుదుగా ఎక్కువ కాలం జీవించి వుండి అండంతో సంయోగం చెందవచ్చు. కానీ, అండం విడుదల అయిన అనంతరం అది రెండు మూడు రోజుల కంటే జీవించదు. కాబట్టి ఋతు చక్రం చివరి దినాలలో దంపతులు సంకోచంలేకుండా సంభోగానికి ఉపక్రమించవచ్చు. 30 దినాల కొకసారి బయట చేరే ముదితలు మొదటి పది రోజులూ చివరి పది రోజులూ సురక్షిత కాలమనీ, మొదటి పది రోజుల కన్నా, చివరి పది రోజులూ విశ్వసనీయమైనవనీ గ్రహించాలి.

కేవలం సరక్షితకాలం మీదనే ఆధారపడే దంపతులు నిర్భయంగా వుండవచ్చా? అని అనేకులు అడిగి తీరుతారు. ఋతుచక్రంలో చివరి రోజులలో కేవలం దీనిమీదే ఆధారపడవచ్చు. కొంతవరకూ మొదటి దినాలలో కూడా ఫరవాలేదు. కానీ, మొదటి రోజుల లోనూ, అండోత్పత్తి ( మధ్య ) కాలంలోనూ ఇతర పద్ధతులను కూడా ఉపయోగించటం క్షేమకరం. సామాన్యంగా తప్పు లెక్కల వల్ల మోసం అవకాశం వుంటుంది. అనుకోకుండా శారీరక, మానసిక పరిణామాలవల్ల ఋతుచక్రంలో మార్పులు రావటం కద్దు. ఇలాంటి సమయాలలో అనుకోకుండా గర్భం తటస్థించ వచ్చు.

ఈ పద్ధతిలో మరొక ముఖ్యమైన లోపం వున్నది. స్త్రీ అవయవాలు వికసించి, పరిమళించి, ఫలోన్ముఖమైన కాలంలో కోరికలు తీరకుండా దంపతులు దూరదూరంగా మసలవలసి రావటం హర్షనీయం కాదు కదా? జంతు జాతిలో ఏ ఆడదీ కూడా తన ఋతు వంధ్యత్వ కాలంలో పురుష సంయోగానికి అంగీకరించదు. ఫలవంతమైన కాలం లోనే సంభోగాన్ని అభిలషిస్తుంది. మానవజాతి కూడా ప్రకృతికి విరుద్ధమైన ఈ పద్ధతిని అవలంబించటం ఆరోగ్య రీత్యా అంత శ్రేష్ఠమైనది కాదనే చెప్పాలి. ఈ పద్ధతిలో స్త్రీ పురుషులు వెల్లివిరిసిన కోరికల పండు వెన్నెల కాలాలలో నిగ్రహం ప్రదర్శించి, బ్రహ్మచర్యం అవలంబించాలి. వినాళ గ్రంథులూ, లింగ గ్రంథులూ చురుకుగా పనిచేసే వ్యక్తులకు ఇది అసాధ్యమైనపనే. అందుకని ఈ పద్ధతిలో ఇతర పద్ధతులను జోడించి పాటించటం పరిపాటి అయిపోతోంది.

అయితే, కేవలం సురక్షిత కాలాన్ని ఉపయోగించినప్పుడు కృత్రిమమైన పరికరాలూ, ప్రక్రియలూ, గ్లిసరీనులూ లేకుండా ప్రకృతి సిద్ధమైన రతిక్రీడ సౌఖ్యాన్ని ఆలుమగలు అనుభవించ గలగడం ఈ పద్ధతి గొప్ప సుగుణం. నెలకు కనీసం పది రోజులైనా ఇలా స్వభావ సిద్ధమైన సమాగమ సౌఖ్యాన్ని పొందటం దంపతులు చాలా మంది అభిలషిస్తారు.

ఇక మిగతా కాలాలలో వుపయోగపడే ప్రక్రియలు ఏమిటో మరి?

**- డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి**

"మూర్తీ..." సిగరెట్ విసిరేసి నా భుజంమీద చెయ్యేశాడు. అప్పుడు పరీక్షగా చూశాను.

సుందరం కళ్ళలో నీళ్ళు!!

"మూర్తీ! నేను తాగుబోతుననీ, ట్రాష్ రైటర్ననీ కదూ? కానీ ఒక్క మాట. అప్పుడప్పుడూ పేవ్‌మెంట్స్ మీద ఆదివారాల రోజుల్లో 'సాహిత్యం దర్శనం', 'నగ్న మందారం', 'కదిలే శవాలు' లాంటి పుస్తకాలు "జ్వాల" అనే పేరుతో కనిపిస్తవి చూడు— వాటి ధర రెండు రూపాయలే అయినా, ఎవరూ కొనరు. వాటిని... వాటిని రాసింది ఎవరో కాదు. ఒకప్పటి సుందరం..."

పాదరసంలా కదిలిపోయాడు.

సుందరం మాటలు సుడిగాలిలా చుట్టేసినాయి!

షాక్... భరించలేని షాక్. ఎవరూ, ఏ పత్రికా వేసుకోని నవలలు—తను పత్రికలో సమీక్షిస్తూ సమాజానికి అద్దం పట్టే రచనలని వ్రాసిన రచయిత 'జ్వాల' సుందరమా?... నో... నో...

భవ, భావాల మధ్య సరిహద్దు సూజో షైనింగ్ ఆకాశంనించి తప్పుకుంది.

ముందుకు కదిలాను.

ప్రెస్‌లోకి వెళ్ళి సీట్లో కూర్చున్నాను. పబ్లిషరు పొద్దున్న నవలలు... రాత్రీ—న... వ...ల...లే!

న...వలలే!!

పగలు కళ్ళు మూసుకున్న వేళ—నిశీధి నర్తిస్తోంది.

టీ తెచ్చారు. వెచ్చగా నరాల్లో చచ్చిపోయిన చైతన్యం. కాగితాలు తెరిచాను. కలం తెరిచాను. మనసు తలుపులు—తలపులు మూసేశాను.

కలం పెట్టపోతూంటే సుందరం రూపం మెదిలింది. "విజయవాడలోనే ఈ ప్రెస్సు...ఇన్ని పత్రికలు... మూర్తీ... కాలం ఎగిరిపోయే గాలిపటం లాంటిది. అది ఎక్కడ పడుతుందో, నిన్నెక్కడ పడేస్తుందో తెలీదు. దారం వదలకు — సాహిత్యానికి శిల్పం, జీవితానికి ఆదర్శం—ఇవి మాత్రమే ఉంటే చాలదు. ఆశ్చర్యపోకు! శిల్పం కోసమే రాస్తే బుచ్చిబాబు 'చైతన్యస్రవంతి' లాగా పనికిరాదు. ఆదర్శం కోసం మాత్రమే రామ్మూర్తిగానే చచ్చిపోతావు. మర్చిపో. నీ కూతురి 'దుకాణం' ముందునించే వెళ్ళినా—టేకిటీజీ... లైఫీజే రేస్... సీ ది గోల్—రామ్మూర్తి పేరు వదిలేయ్—"రంభ" అని పెట్టుకుని ఆ కథలు రాయి... బెస్టాఫ్ లక్..."

—సుందరం ఆఖరి మాటలు— మనసులో అణువణువునీ తట్టి లేపుతూ—....

"ఏమండీ! త్వరగా రాయండి. రెండింటికల్లా ఒక కథయినా పూర్తి కావాలి." పాతిక రూపాయలు చేతిలో పెట్టాడు పబ్లిషరు....

—అందుకుంటుంటే ప్రపంచాన్ని మోస్తున్నంత బరువనిపించింది. రాయాలి. త్వరగా రాసేసి ఈ బరువుని దింపేయాలి. కడుపులోకి...

కళ్ళు మూసుకున్నాను. రెప్పల అంచులు రెండు సార్లు రెక్కలు విరిగిన పిట్టల్లా కొట్టుకున్నయ్—

గదిలో నిశ్శబ్దం మధ్య మధ్య దూరంగా మరో గదిలోంచి వింత శబ్దాలు ప్రింటింగు మిషను టకటకలు....

అస్తిత్వం లేదు—అనంతంలోంచి శబ్దం... అణువుకీ అణువుకీ మధ్య మాట్లాడే నిశ్శబ్దం...లో....

—కలం కదిలింది.

కొన్ని కోట్ల హృదయాల్లో సముద్ర జ్వాలలు రేపేందుకు—"రంభ" కదిలింది.

సాహితీ శిల్పం ఘల్లుమంది. ఊపిరి బిగిసింది.. నరం వణికింది.—"నగ్నంగా మంచంమీద రాణి... ఎగిరి మీద పడ్డాడు రాజా... కాంక్ష... బలమైన యవ్వనం... కాలిపోయే నరాలు... బిగిసిన కౌగిలి... రాజా చెయ్యి ఆమె ఎత్తయిన రొమ్ము..." ★